క్లుప్తంగా

మోడల్‌స్కూల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్



ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్న మోడల్ స్కూల్ విద్యార్థినులు

కొండమల్లేపల్లి : నేరెడుగొమ్ము మోడల్ స్కూల్ విద్యార్థులు దసరా సెలవుల్లో వృత్తి విద్యపై పది రోజుల ఇంటర్న్ షిప్‌లో భాగంగా కొండమల్లేపల్లిలోని హారిక డిజిటల్ ఫొటో స్టూడియో అండ్ గ్రాఫిక్స్‌లో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.శిరీష మాట్లాడుతూ వృత్తి విద్య ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ జి.భార్గవి, జి.సురేష్, జి.నవకాంత్, ఎం.జాని, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల్లో చేర్పించాలి



త్రిపురారం : సమావేశంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి లీల

త్రిపురారం : ప్రభుత్వ లక్ష్యం మేరకు గ్రామాల్లో ప్రతీ మహిళా సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల్లో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని త్రిపురారం మండల ప్రత్యేక అధికారి లీల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, మహిళ సమాఖ్య సభ్యులు, మాహిళ సంఘాల లీడర్లకు వృద్ధులు, కిషోర బాలికలు, దివ్యాంగుల సంఘాల ఏర్పాటు, అలాగే తెలంగాణ ఓపెన్ స్కూల్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారం లీల హాజరై మాట్లాడారు. చదువు మధ్యలో ఆపిన వారు ఓపెన్ స్కూల్ విధానాన్ని వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయ కుమారి, ఎంఈఓ రమావత్ రవి నాయక్, ఏపీఎం నాగేందర్, ఓపెన్ స్కూల్ కోకోఆర్డినేటర్ మాలోతు దశరథ నాయక్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

డిండి: స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జెడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్లలో దేవరకొండ నియోజకవర్గంలో ఎస్టీలకే కేటాయించడాన్ని పునరాలోచించి వాటిలో కొన్ని ఎస్సీలకు కూడా కేటాయించాలని మండల ఎస్సీ వర్గాల నాయకులు మంగళవారం ఎంపీడీఓ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, శ్రీకాంత్, ఉస్సేన్, రాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ పోటీలు

నల్లగొండ టూటౌన్: రింగ్‌బాల్ క్రీడాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలో ఎజ్జీ కాలేజీలో నిర్వహిస్తున్న టెన్నికాయిట్ పోటీలు మంగళవారం ముగిశాయి. సోమయ్య, రాజేష్ ప్రథమ బహుమతి, శ్రీనివాస్, వెంకన్న ద్వితీయ బహుమతులు సాధించారు. విజేతలకు పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కందికట్ల కరుణాకర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దార సత్యనారాయణ, పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు పూర్తిస్థాయి పని కల్పించాలి

నల్లగొండ టౌన్: ఎఫ్‌సీఐ గొల్లగూడ గోదాంలో పనిచేస్తున్న క్యాజువల్ మహిళా కార్మికులకు పూర్తిస్థాయి పని కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మంగళవారం ఎఫ్‌సీఐ మేనేజర్ సువిల్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదాంలో మహిళా క్యాజువల్ కార్మికులు 40 మంది పనిచేస్తున్నారని, లింగమ్మ, ధనమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా కరెంట్ స్తంభం

నిడమనూరు : నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో రోడ్డుకు అడ్డంగా కరెంట్ స్తంభం ఉంది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.



ఎర్రబెల్లిలో రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్తంభం

వైభవంగా నవరాత్రి ఉత్సవాలు



తిరుమలగిరి(నాగార్జున సాగర్) : అమ్మవారి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



తిరుమలగిరి(నాగార్జున సాగర్) : చిన్నారులకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మిర్యాలగూడ : అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



హాలియా : అన్నదానం ప్రారంభిస్తున్న కమిషనర్ రామదుర్గారెడ్డి



పెద్దవూర : దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



దేవరకొండ : దుర్గాదేవి హోమం నిర్వహిస్తున్న భక్తులు



త్రిపురారం : పెద్దదేవులపల్లిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపెద్దలు, భక్తులు



హాలియా : అమ్మవారి విగ్రహం వద్ద మహాచండీ యాగం నిర్వహిస్తున్న పురోహితులు



మిర్యాలగూడ : చండీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

గుర్రంపోడు : స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలపై ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్ బుక్ నియమనిబంధనలు పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన ప్రత్యేక దృష్టి ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి మానేసిన, 14 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)లో చేర్పించి పదో తరగతి పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. గుర్రంపోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుభాషిణి, తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈఓ ఎస్.యాదగిరి, రిసోర్స్ పర్సన్లు ఎండీ గౌస్‌మెయిసుద్దీన్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ : గ్రామపంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శేషగిరిశర్మ, తహసీల్దార్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన పెంచుకుని ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ రాఘవరావు, ఎంఈఓ బాలు, మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రిసైడింగ్ అధికారులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాతంగి రమేష్, తహసీల్దారు రాగ్యానాయక్, ఎంపీఓ మోసిన్ బిన్ అహ్మద్, ఏపీఓ సూరానాయక్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా సహాయ ఎన్నికల అధికారి, కొండమల్లేపల్లి ఎంపీడీఓ సుధీర్ కుమార్ సూచించారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బ్యాలెట్ బ్యాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పేపర్ సీల్‌లో కవర్లు, అడ్రస్ ట్యాగులు ఇతర ఎన్నికల సామిగ్రి వినియోగంపై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్ కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సమయంలో నిర్వహించే విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వి.రమేష్, సిబ్బంది డాకు నాయక్, వినోద్‌రెడ్డి, ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : స్థానిక సంస్థల ఎన్నికల విధులను ఎన్నికల అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని దేవరకొండ ఎంపీడీఓ డానియల్ అన్నారు. మంగళవారం దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఇప్పటికే సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్‌లో ఎన్నికల విధులు, నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ప్రిసైడి ంగ్ అధికారులున్నారు.



అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న అధికారులు



పాల్గొన్న ప్రిసైడింగ్ అధికారులు

బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలి

మిర్యాలగూడ : స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండి పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి కాలనీలోగల బీఆర్‌ఎస్ కార్యాలయంలో వేములపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. పార్టీ తరుపున ఎవరిని అభ్యర్థిగా నియమించినా అందరూ సమష్టిగా కృషి చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేశారని ఆ కార్డును గ్రామాల్లో ప్రజలందరికీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, పేరాల కృపాకర్‌రావు, నంద్యాల శ్రీరాంరెడ్డి, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, మేక రవి, పేరాల గురువారావు, దేవరాజ్, రేగూరి రాము, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

ఎంపీఓగా ఎంపికైన గూడూరు వాసి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన ఇరుగంటి చిన మట్టయ్య–లింగమ్మ దంపతుల కుమారుడు ఇరుగంటి నాగరాజు ఇటీవల వెలువడిన గ్రూప్–2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 838వ ర్యాంకు సాధించి మండల పంచాయతీ ఆఫీసర్‌గా నియమకమయ్యాడు. నాగరాజు 1 నుంచి 7వ తరగతి వరకు గూడూరు యూపీఎస్‌లో, 8 నుంచి 10వ తరగతి బకల్‌వాడీ పాఠశాలలో, ఇంటర్మీడియెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. బీటెక్ హైదరాబాద్‌లో చదివాడు.



ఇరుగు నాగరాజు

దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 47వ వార్డు ఇస్లాంపురలో పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్‌చార్జ్ ఎంఏ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రుక్షాన, సైదాబాబా, గఫార్, వెంకట్‌రెడ్డి, నాగలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌వీకేఎస్‌లో చేరికలు

మిర్యాలగూడ : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఎఫ్‌ఎం జీఆర్–1గా పనిచేస్తున్న తిప్పారపు రమేష్ మంగళవారం టీఆర్‌వీకేఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తిప్పారపు రమేష్‌కు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ యూనియన్ సభ్యత్వం అందించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అసోసియేట్ సెక్రటరీ బోదెల్ల శ్రీనివాస్‌రావు, వైటీపీఎస్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల వీరనారాయణ, నాదెళ్ల రవికుమార్, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రవీందర్‌రెడ్డి, రీజనల్ ట్రెజరర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టైపింగ్ ఇన్‌స్టిట్యూట్ తరలించొద్దు

మిర్యాలగూడ టౌన్ : టైపింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను మిర్యాలగూడ నుంచి తరలించొద్దని తెలంగాణ మట్టిమనిషి, ఆలగడప మాజీ సర్పంచ్ వేనేపల్లి పాండు రంగారావు అన్నారు. మంగళవారం ఆలగడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 50ఏళ్లుగా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న టైపింగ్ పరీక్షా కేంద్రాన్ని మిర్యాలగూడ నుంచి నల్లగొండకు తరలించడం చాలా అన్యాయమన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని టైపింగ్ పరీక్ష కేంద్రాన్ని నల్లగొండకు తరలించకుండా మిర్యాలగూడలోనే ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జడ నవీన్, బూరుగు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికలకు సిద్ధం కావాలి

మిర్యాలగూడ : స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, సీపీఎం అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నికల్లో ప్రజలు మద్దతుగా నిలిచి అత్యధిక స్థానాలను గెలిపించాలని కోరారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన రిజర్వేషన్ కేటాయింపులో అవకతవకలు జరిగాయని, వాటిని సవరించాలని కోరారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకుల వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్చంద్ర, రవినాయక్, శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, రెమిడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, బావండ్ల పాండు, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, జటంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

రిజర్వేషన్లపై పునఃసమీక్షించాలి

దేవరకొండ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల అమలుపై పున:సమీక్షించాలని ఎస్సీ సంఘాల నాయకులు పలువురు డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. దేవరకొండలో ఇప్పటి వరకు ఎస్సీలకు సరైన గుర్తింపు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ అందరికీ సమన్యాయం చేయాలని వారు కోరారు. ఎస్సీలకు మండల పరిషత్, జిల్లా పరిషత్‌లో అవకాశాలు లేకుండా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీలకు దక్కాల్సిన హక్కులను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా నేటి నుంచి 9వ తేది వరకు దశలవారిగా వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ సంఘాల నాయకులు ఏకుల రాజారావు, ఎర్ర కృష్ణ, నల్ల వెంకటయ్య, ఏకుల సురేష్, గోపాలదాసు చెన్నయ్య, నూనె సురేష్, భిక్షపతి, సైదులు, అశోక్, జితేందర్, జీవా, యాదగిరి, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

బీఆర్‌ఎస్ హయాంలో అన్నివర్గాలకు అన్యాయం

త్రిపురారం : పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పర్యటించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.10వేల కోట్లు సర్పంచ్‌లకు బాకీ పడ్డ బీఆర్‌ఎస్.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకపోతోందని అన్నారు. మళ్లీ ఇప్పుడు బీఆర్‌ఎస్ నాయకులు అంతా కలిసి బాకీ కార్డు పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తోందని, రుణమాఫీ అమలు చేసింది తెలిపారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై భారం మోపిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థలు, సర్పంచ్‌ల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు ఓటుతో మరోసారి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోపగాని మాధవి

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి



పెద్దవూర: మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమాదేవి

పెద్దవూర : స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ మానె ఉమాదేవి అన్నారు. జీపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారులు(పీఓ)ల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బ్యాలెట్ బాక్స్‌లను ఉపయోగించి ఏ విధంగా ఎన్నికలు నిర్వహించాలి, బ్యాలెట్ పేపర్ నిర్వహణ, ఎన్నికల సమయంలో ఏ మెటీరియల్‌ను ఎలా వినియోగించాలి, టెండర్ ఓటు రాకుండా ఎలా చర్యలు తీసుకోవాలి, కౌంటింగ్ ఎలా నిర్వహించాలనే అంశాలపై మాస్టర్ ట్రైనర్‌లు ఇరుమాది పాపిరెడ్డి, మేదరి దేవేందర్ శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, మండల విద్యాధికారి తరి రాములు, ఎంపీఓ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలి

నిడమనూరు: ఎన్నికల నిర్వహణపై ఉద్యోగులు అవగాహన ఉండాలని ఎంపీడీఓ బీ. రమేశ్ సూచించారు. మండల, జిల్లా ప్రాదేశిక, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పీఓ, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం రైతు వేదికలో నిర్వహించారు. శిక్షణపై ఎంపీడీఓ మాట్లాడుతూ పీఓ హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల స్వీకరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్ వెంకన్న, హెచ్‌ఎం రిసోర్స్ పర్సన్స్ సుదర్శన్, సైదులు, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు హాజరయ్యారు.

ఓపెన్ స్కూల్, ఇంటర్‌లపై అవగాహన కల్పించాలి

పెద్దవూర: మధ్యలో బడిమానేసిన వారికి ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ మానె ఉమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వీఓఏలు, సీసీలు, హెచ్‌ఎంలు, మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని వెలమగూడెం, చలకుర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లలో ఓపెన్ స్కూల్ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు మండలంలో ఓపెన్ టెన్త్‌లో 38 మంది, ఓపెన్ ఇంటర్‌లో 29మంది అడ్మిషన్ పొందినట్లు తెలిపారు. అవసరమైతే ఫీజు చెల్లించే స్థోమత లేని వారికి దాతల సహకారంతో అడ్మిషన్ పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ విధానాన్ని ఉపయోగించుకోవాలి

నిడమనూరు : ఓపెన్ స్కూల్ విధానంలో పదో తరగతి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా మహిళా సంక్షేమాధికారి కేవీ కృష్ణవేణి, ఎంఈఓ ఎల్ వెంకన్న సూచించారు. మంగళవారం రైతువేదికలో కృష్ణవేణి, ఎంఈఓ మాట్లాడుతూ మహిళా సంఘాల ప్రతినిధులు, వీఓఏలతోపాటు, స్థానిక ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాల్లోని డ్రాప్‌వుట్స్‌ను గుర్తించి, ఓపెన్ స్కూల్ విద్యా విధానంలో పదో తరగతి పూర్తిచేసేలా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. రమేష్, గౌతమ్, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర : మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమాదేవి

బీసీలకు అన్యాయం చేస్తున్నారు



మాట్లాడుతున్న జీడయ్యయాదవ్

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎంపీడీఓ పారదర్శకత పాటించకుండా బీసీలకు అన్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దామరచర్ల మండలంలో మొత్తం 35 గ్రామపంచాయతీలు ఉండగా.. అందులో ఎస్టీలకు నాలుగు గ్రామపంచాయతీలు కేటాయించారని తెలిపారు. మిగిలిన 31 గ్రామపంచాయతీల్లో సుమారు 13 నుంచి 14 గ్రామపంచాయతీలు బీసీలకు కేటాయించాలని, కానీ అధికారులు బీసీలకు 11 గ్రామపంచాయతీలు మాత్రమే రిజర్వ్ చేశారని ఆరోపించారు. మండలంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాకుండా అధికారులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కుమార్, రమేష్, సతీష్, శ్రీను పాల్గొన్నారు.

సఫాయి కార్మికులకు అవగాహన

నల్లగొండ: స్వచ్ఛతా హీ సేవ–సఫాయిమిత్ర సురక్ష శివిర్‌లో భాగంగా ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో సఫాయి కార్మికులకు మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ మేనేజర్ ఆదిమల్ల శంకర్ సఫాయి కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సతీష్‌రెడ్డి, శ్రీను, వెంకన్న, మహేశ్వరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎఫ్‌సీఐ ఉద్యోగులు